


# కలల కలతల రాత్రి

నటరాజ్ ముక్కామల

కొత్త అల్లుడు అత్తవారింట్లో మూణ్ణిద్దర్లూ అయిపోయాయనిపించాడు కానీ ఆ మూన్నాళ్ళు మొదటి రాత్రే పెళ్ళికూతుర్ని పూల జడతో అలంకరించి అతని గదిలోకి పంపించటంతో నిజానికి ఒక్క రాత్రీ తనూ నిద్రపోలేదు... భార్యనూ నిద్రపోనీలేదు.

మూణ్నెల్ల క్రితం అరుణను పెళ్ళిచూపుల్లో చూసిన క్షణం నుంచే ఆమె ఎడబాటును ఇక మరోక్షణం కూడా భరించ లేని 'అరుణదాసు'డై పోయి, పెళ్ళి కొడుకును చేసే ఉదయం వరకూ గడ్డం పెంచేసి, ఏమీ చేయాలనిపించని తినా లనిపించని మానసిక వ్యథకు గురై... చిక్కి శల్యమై పోయాడు రాంబాబు.

"ఆడపిల్ల పెళ్ళి అనుకోగానే చేసేయాలంటే ఈ రోజుల్లో మాటలా అన్నయ్యగారూ? ఇప్పుడు తాంబూలాలు పుచ్చుకోవచ్చును గానీ పెళ్ళికి మాత్రం చైత్రమాసం వరకూ వ్యవధి కావాలి!"

కాబోయే అత్తగారు ఆరోజున తండ్రిని అభ్యర్థిస్తూ ముహూర్తాన్ని వెనక్కు నెట్టేయ టానికి ప్రయత్నించటాన్ని భరించలేని రాంబాబు.. ముందున్నది చలికాలం అన్న జ్ఞానం కలిగే సరికి వణికిపోతూ మధ్యలో కల్పించుకుని,

"మాకు మార్చి నుంచి మే, జూన్ వరకూ ఒక్కరోజు సెలవు కావాలన్నా దొరకటం కష్టం. డిసెంబర్‌లో అయితే అంత ఇబ్బందుండదు." అంటూ తండ్రి చూపులను తప్పించుకుంటూ అరుణ వంక వోరగా చూశాడు.

ఆమె తలొంచుకునే ముసి ముసిగా నవ్వుతూంటే, 'అలా నవ్వుతూ నన్ను చిత్రహింస పెట్టకు అరుణా' అంటూ అప్పటికే ఆమెకు అంకితమైపోయిన అతని హృదయం మోస్తున్న బాధతో మూలుగుతూ మనిషిని ఉక్కిరి బిక్కిరి చేసింది.

ఆ నాటి నుంచీ... ముహూర్తానికి ఇంకో గంటన్నర సేపు ఉందనే వరకూ... తను మరో మార్గం లేని పరిస్థితుల్లో చేయాల్సొస్తున్న 'అరుణ రాత్రి జాగరణ'ం గురించి, తన బరువెక్కిన హృదయం నిట్టూర్పై విరహ వేదనల నుండి వెలువడే విషాదభావనా ప్రవంతి గురించి తనకు కొత్తగా అలవడిన కవిత్వపు ధోరణిలో సుదీర్ఘ విరామం, ఎడ తెరిపి లేని ఉత్తరాల రూపేణా ఆమె దివ్య సముఖానికి తెలియజేసు కుంటూనే ఉన్నాడు రాంబాబు. తన విన్నపాలనూ ఆ తాపత్రయపు ఒంటరి బ్రతుకురాని తన దీన పరిస్థితినీ నిర్లక్ష్యం చేయకుండా వీలయినంత త్వరలో తన చెంత వాలమంటూ బ్రతిమాలు కుంటూనే ఉన్నాడు.

పెళ్ళి చూపులు కూడా పూర్తిగా అయ్యీ అవక ముందు నుంచే తనలా ప్రవర్తించడాన్ని చూసే వాళ్ళు నవ్వి ఎగతాళి చేస్తారని ఏ మాత్రమూ సందేహించక పోగా, అరుణ మెళ్ళో ఆ మూడు ముళ్ళూ బిగించినప్పటి నుంచీ ఆమెతో ఎలా మసలటానికైనా తనకు లైసెన్స్... లైన్‌క్లియర్ దొరికినట్లుగా సంబర పడిపోతూ పరిసరాలనూ, చుట్టు పక్కల నర సంచారాన్నీ కూడా పూర్తిగా విస్మరించాడు రాంబాబు.

"మా మరదలి మీద నాకున్న ప్రేమనంతా ఇప్పుడే ఇలా ఒలకబోసేస్తే ఎలా అన్నయ్య గారూ? మా కాపురానికీ కొంచెం దాచుకోండి..." అంటూ అరుణ అన్న భార్య నవ్వితే.

'మనిద్దరి అన్యోన్యతనూ చూసే వాళ్ళలా ఈర్ష్య పడుతూంటే దృష్టి తగుల్తుందేమో" అంటూ భార్య చెవిలో నోరు పెట్టి ఆమెను నవ్వించ టానికి ప్రయత్నిస్తున్న భర్తతో,

'అందరి ఎదుటా అలా ప్రవర్తించకండి!' అని చెప్పాలనుకునీ, అతను ఏమనుకుంటాడో నన్న భయంతో సందేహిస్తూ మరో పక్క సిగ్గుతో

కుంచించుకుపోతూ... సిగ్గుల పొదకు బలవంతాన నవ్వును తెప్పించుకుంటూ రాంబాబు వంక దీనంగా చూసింది అరుణ.

మొదటి చూపులోనే అరుణని అంతగా ప్రేమించాడు రాంబాబు. ఆ అందాల రాశి తన భార్య అయినందుకు ఎంతో మురిసిపోయాడు. కోతి కాకపోయినా కొబ్బరికాయ దొరికినంత సంబరంగా ఉందతనికి.

కాపురానికి వెళ్తూన్న కూతుర్ని తల్లిదండ్రులు కన్నీటితో సాగనంపుతూంటే అరుణ అన్నా, వదినా దుఃఖాన్ని ఎలాగో అణచుకోగలిగారు కానీ పదేళ్ళ మేనల్లుడు ... నానీ మాత్రం "నేనూ వస్తా అత్తయ్యా" అంటూ మారాం చేశాడు.

పొర్లుకొస్తూన్న దుఃఖాన్ని ఆపుకోటానికి విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా, "వెళ్ళొస్తాం" అంటూ గుమ్మం దాటింది అరుణ. గతించిన ఎన్నో జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.

తన తోడుగా మూణ్ణిద్రలకు మేనమామ భార్య పినతల్లి కూతురు తమ పక్కనే కూర్చోటం వల్ల భార్యతో హాయిగా మాట్లాడలేక పోతూన్న కోపంలో... కనీసం ఆమె చేతిని తన అరచేతిలోకి తీసుకొని ప్రేమగా నొక్కే అవకాశమైనా లేకుండా చేస్తూన్న బంధువు లిద్దర్నీ మనసులోనే కసిగా తిట్టుకుంటూ, తన బాధను గమనించి కొంటెగా నవ్వుతూ చూస్తూన్న అరుణ కళ్ళల్లోకి సూటిగా చూడలేని నిస్సహాయ స్థితిలో తాసెప్పలో...ముళ్ళ మీద కూర్చున్నట్లు అవస్థ పడిపోతున్నాడు రాంబాబు, రైల్లో.

ఇల్లు చేరినా రాంబాబుకు ఆ అవస్థ తప్ప లేదు. పెళ్ళికి తీసుకున్న సెలవులో మిగిలిన ఇంకా నాలుగు రోజులూ, ఒక ఆదివారం తమ వంటరి కాపురానికి అడ్డుగా ఉన్నాయి. తమకంటూ ప్రత్యేకంగా ఒక గదంటూ లేని అక్కడ్నుంచి వెంటనే తను ఉద్యోగం వెలగబెట్టే ఊరికి వెళ్ళిపోతామంటే అమ్మ ... నాన్న మిగతా అందరూ ఏమనుకుంటారోనన్న ఆలోచన మాత్రం అప్పుడు కలిగింది. కనీసం సాయంత్రం వేళయినా ఇద్దరూ ఇంట్లోంచి బయటపడి ఏ పార్కులో, సినిమా హాలు చీకట్లోనో కాసేపు కూర్చుందామన్నా అరుణ సహాయ నిరాకరణ ప్రవర్తన రాంబాబుని మరింత బాధిస్తూంది.

"పొద్దస్తమానం ఆ వంటింట్లోనే తారట్లాడుతూ అత్తగారిని ఇప్పట్నుంచే కాకా పడుతున్నావేమిటి?" అని కోపంగా అడిగితే.

"మన ఊరు వెళ్ళాక... నా మీద మీకున్న కోపాన్నంతా మీ ఇష్టం వచ్చినట్లు తీర్చుకోండి" అంటూ తన నవ్వుతో ఆ తన్ని మరింత ఉడికిస్తూ, అణగని కోర్కెలకు మరింత కసిని జోడిస్తూ, మెల్లిగా జారుకుంది అరుణ.

ఆ ఆదివారం ఉదయం స్వేచ్ఛ పొందిన రాంబాబు హృదయం పరవశంతో పొంగిపోతూంది.

"నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తానని ప్రమాణం చేయలేను కానీ... నిన్ను నా ప్రాణం కన్నా ఎక్కువగా చూసుకుంటాను అరుణా!"

వేగంగా దూసుకుపోతూన్న ట్రెయిన్ కంపార్ట్‌మెంట్ కిటికీ గుండా బైటకు చూస్తూ అతని మాటలను పరధ్యానంగా వింటూందే కానీ, ఆ సమయంలో అరుణ ధ్యాసంతా మరెక్కడో ఉంది.

తన అదృష్టం గురించి రాంబాబు ఏదేదో మాట్లాడేస్తున్నాడు. పెళ్ళంటే ఏమిటో తెలుసుకోగలిగే వయసూ ... దాని గురించి ఆలోచించాల్సిన అవసరం తనకు కలిగిన్నాటి నుంచీ ఆమెలాంటి రూపాన్నే తన భార్యగా ఊహించుకుంటూ బ్రతికానని, తన కలలను నిజం చేస్తూ తనను పెళ్ళి చేసుకోటానికి అంగీకరించిన ఆమెకు ఎంతో ఋణపడి ఉన్నానని ... ఎన్నెన్నో చెప్పుకుపోతున్నాడు.

"నువ్వెవరినైనా ఇంతవరకూ ప్రేమించావా అరుణా?"

మౌనంగా కూర్చున్న అరుణను మాటల్లోకి లాగాలని అలా సరదాగా తను అడిగిన ప్రశ్నకు భార్య వెంటనే సమాధానం చెప్పకుండా అలాగే తన ఆలోచనా లోకంలోనే పరిభ్రమిస్తూండటం రాంబాబును కలవరపరిచింది. తన ప్రశ్నకు సమాధానం వచ్చేవరకూ అతను వదల్లేదు.

భార్య తనను తప్ప మరెవర్నీ ప్రేమించలేదని మాటగా చెప్పలేని సిగ్గుతో తలొంచుకుని క్రీగంట తనవంక చూస్తూ అందంగా నవ్వుతుందని ఎంతో మధురమైన దృశ్యాన్ని అద్భుతంగా ఊహించుకొన్న రాంబాబు అతి ఘోరమైన నిరాశకు గురైనాడు పాపం!

"ఇప్పుడు చెప్పను" అంటూ చాలా సీరియస్‌గా అతన్ని పెద్ద సస్పెన్స్‌లో పెట్టేసింది అరుణ.

ఆ రాత్రి ట్రెయిన్‌లో రాంబాబుకు సరిగా నిద్ర పట్టలేదు.

మర్నాటి ఉదయానికి సరిగా తన గమ్యం చేరింది రైలుబండి.

మొదటి నాలుగు రోజులూ ఎలా గడిచిపోయాయో వాళ్ళిద్దరికీ తెలీదు.

ఆ రాత్రి ...

భార్యను ముద్దుల్లో ముంచెత్తి నిద్రబుచ్చాడు కానీ రాంబాబుకుమాత్రం ఎంత ప్రయత్నించినా కళ్ళు మూతలు పడటం లేదు. తనకూ నిద్ర వచ్చే వరకూ తోడుగా మేల్కొంటుందని అరుణను మళ్ళీ లేపా లనుకున్నాడు గానీ, రోజంతా ఇంటి చాకిరీతో అలసిపోయి ఉంటుందని, మళ్ళీ పాపం అయిదింటికే లేచి పంపునీళ్ళు పట్టాలనీ తొందరపడుతూ తన ఆలోచనకు స్వస్తి చెప్పి, తల క్రింద చేతులు పెట్టుకుని సిగరెట్ కాలుస్తూ పడుకున్నాడు.

నోటి నుంచి తప్పించుకుని బైట పడి సుడులు తిరుగుతూన్న పొగ అంత చీకట్లోనూ స్పష్టంగా, తెల్లగా, రకరకాల ఆకారాల్లోకి మారుతూన్నట్లు అనిపిస్తూంది. అక్కడా అరుణ రేఖా చిత్రం కనిపిస్తుందేమోనని వెతుకుతున్నాడు రాంబాబు. . .

"ఏమ్ మా ..."

ఉలిక్కిపడుతూ ప్రక్కన పడుకున్న అరుణ వంక చీకట్లోకి చూస్తూ, "అమ్మా దొంగ! అప్పట్నుంచి నిద్ర పోతూన్నట్లు నటిస్తున్నావా?" అంటూ ఆమె మీదకు వాలాడు రాంబాబు.

అరుణ కలవరిస్తూంది.

అంత స్పష్టంగా లేకపోయినా అతను ఆమె మాటల్ని పోల్చుకో గలుగుతున్నాడు.

"అబ్బ ... ఎంత గట్టిగా కొరికావో చూడు ... బుగ్గమీద గాటు నొప్పి పెడుతూంది."

తను ఎన్నోసార్లు ముద్దు పెట్టుకున్నాడు గానీ, గాటుపడి నొప్పిపెట్టేంత గట్టిగా మాత్రం భార్యని బుగ్గమీదా ఎప్పుడూ కొరకలేదని రాంబాబుకు తెలుసు కానీ... అరుణ ఎందు కలా కలవరిస్తూందో మాత్రం తెలియటం లేదు.

ఆ పలవరింతల్లోని చివరి ప్రయోగం గుండె గుచ్చేసరికి అతన్లో అశాంతి చెలరేగింది.

అరుణ నిద్రలోనే బిగ్గరగా నవ్వుతూంది.

పెళ్ళికి ముందు జరిగే ప్రేమ కలాపాలు ... యుగళ గీతాలతో ఆ కౌగిలింతలు ... అనేకంటే మీరే హద్దులు, పరిస్థితులు ప్రతికూలిస్తే జరిగే ఇష్టంలేని పెళ్ళి ...

తను చూసిన సినిమాల్లోని ఎన్నోదృశ్యాలు... చదివిన కథల్లోని ఎన్నో సంఘటనలు అతని కళ్ళ ముందు భరించలేని దృశ్యాలుగా కదలాడుతూ రాంబాబును పిచ్చివాణ్ణి చేస్తున్నాయి.

"అరుణ ఇంతకుముందే ..."

ఎంత కాదనుకున్నా మనసులో అదే ఆలోచన పదే పదే పోరు పెడుతూంది.

వెంటనే భార్యను లేపి నిజాన్ని తేల్చేయాలనిపించింది.

"కానీ ... తను ఆమెను నిలదీసి అడిగినంత మాత్రాన నిజం చెప్తుందనేముంది? ఒక అందమైన కథేదో అల్లి ...

నన్ను అనుమానించకండి! అగ్ని ప్రవేశం చెయ్యమన్నా చేస్తాను. ఈ మంగళసూత్రం సాక్షిగా చెబుతున్నాను. నా హృదయంలో మీకు తప్ప మరెవరికీ స్థానం లేదు. దేవునిలా పూజించుకుంటూ, ఆశలతో, కలలతో మన కాపురాన్ని నాశనం చేసుకుంటూ నాకు అన్యాయం చేయటం మీకు భావ్యమా అంటూ కాళ్ళా వేళ్ళా పడుతూ ప్రాధేయపడుతుంది.

పెళ్ళి చూపుల్లో ఎంత అమాయకురాలిలా నటించింది! తేనె పూసిన కత్తంటే ఇలాగే ఉంటుందేమో? అందుకే తనలాంటి మామూలు ఉద్యోగస్థుడికి అంత అందమైన, చదువుకున్న కూతుర్ని కట్టబెట్టడానికి వెంటనే సిద్ధమయ్యారా తల్లిదండ్రులు! మొక ఏ కథో లేకపోతే, అరుణమాత్రం తనలాంటి సామాన్యుణ్ణి పెళ్ళాడటానికి అంగీకరించి ఉంటుందా?

అందుకే 'ఎవరినైనా ప్రేమించావా?' అని తను సరదాగా అడిగినందుకే సీరియస్‌గా ఆ మాటను దాటేస్తూ, 'ఇప్పుడు చెప్పను' అంటూ తప్పించుకుంది ట్రెయిన్‌లో! నిజాన్ని ఎలా ధైర్యంగా చెప్ప గలుగుతుంది? అయినా ఇలాంటి వాళ్ళకూ అంతరాత్మంటూ ఉంటేనా? ఛా! ... తనింత తెలివిగలవాడై ఉండీ ఎంత తేలిగ్గా మోసపోయాడు!

సూర్యుడు ఉదయించే సమయానికి అరుణ పట్ల రాంబాబు మనసు పూర్తిగా ద్వేష

పూరితమై పోయింది.

తను లేచేసరికే ఇంటి కప్పు కూలి పడి పోయేంత తీక్షణంగా దాని వంకే చూస్తూ పడుకొన్న భర్తను చూసి నవ్వుతూ, "శ్రీవారు రాత్రంతా మేల్కొనే ఉన్నట్టున్నారు! నే వొచ్చాక కూడా ఇంకా ఈ జాగరణలు ఎందుకో?" అంది అరుణ దుప్పటి మడత పెడుతూ.

'అవును! నీలాంటి ఆడది పక్కన పడుకుంటే ఏ క్షణంలో పక్కలోకి బల్లెం దింపుతుందోనన్న భయం తప్ప, ప్రశాంతంగా నిద్దరేలా పడుతుంది?' అని మొహం మీదే అనేయాలను కున్నాడు. కానీ, నిబ్బరించుకుంటూ, "ఇప్పుడే లేచాను..." అని అబద్ధమాడుతూ, ఇంకా బద్ధకం వదలేదన్నట్టుగా మరో వైపు దొర్లి, బలవంతాన కళ్ళు మూసుకు పడు


# చిగుళ్ల బాధలనుండి ఉపశాంతి గురించి ఆశ్చర్యకరమైన విషయాలు

ఫోర్‌హాన్స్ వాడేవారు తమంత తాముగా వ్రాసిన అనేక ఉత్తరాల్లో రెండు:

**"పళ్లను శుభ్రపరచడమేకాక, పంటి సంబంధమైన బాధలను పోగొట్టే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది."**

"...ఎప్పుడైనా నేనుగాని, మా కుటుంబంలో మరెవరైనా గాని పళ్ల, చిగుళ్ల నొప్పితో బాధ పడితే మేము ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు వాడతాము....వెంటనే నొప్పి తగ్గిపోతుంది. మీ ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు పళ్లను శుభ్రపరచడమేకాక పంటి సంబంధమైన బాధలను పోగొట్టే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది..."

(సం) దీపా షరద్ పట్వర్ధన్
బొంబాయి

**"...చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతోంది..."**

"...అందరికీ, ముఖ్యంగా చిగుళ్ల, పళ్ల బాధలు గలవారికి, ఒక అద్భుతమైన టూత్ పేస్టుగా ఫోర్‌హాన్స్‌కు మించినది లేదని చెప్పడానికి నా కెటువంటి సందేహం లేదు. నేను కాలేజీలో చదువుకొంటున్న రోజుల్లో చిగుళ్ల బాధలకు గురి అయ్యాను. అప్పుడు మా కాలేజీ డాక్టరు ఈ పేస్టునే వాడమని సలహా ఇచ్చారు. ఇదే నాకు తోడ్పడింది. ఈ నాటికీ, ఆరోగ్యమైన చిగుళ్లు కలిగి ఉండటానికి తోడ్పడుతోంది..."

(సం) గౌర్ కిషోర్ చక్రవర్తి
బర్ద్వాన్

(పై ఉత్తరాలు, అలాంటి అనేక ఉత్తరాల ఫోటో కాపీలు జెఫ్రీ మానర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్ ఏ ఆఫీసుల్లోనైనా చూడవచ్చు.)

## దంత వైద్యుడు సృష్టించిన ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుతో మీ చిగుళ్ల పట్ల శ్రద్ధ తీసుకోండి




**డాక్టర్ ఫోర్‌హాన్స్ యొక్క అద్వితీయమైన ఫార్ములా**

డాక్టర్ ఫోర్‌హాన్స్ ఫార్ములాలోని శక్తివంతమైన అస్ట్రింజెంట్ చర్య చిగుళ్ల పైభాగాన్ని గట్టి పరచి, చిగుళ్ల బాధలు నివారించడానికి తోడ్పడుతుంది.

**దంత వైద్యులు ఏమంటున్నారంటే**

చిగుళ్ల బాధల వల్ల ఆరోగ్యమైన పళ్లు కూడా ఊడిపోవచ్చు. అంచేత ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుతో, ఫోర్‌హాన్స్ డబుల్ యాక్షన్ టూత్ బ్రష్‌తో రాత్రి, ప్రొద్దున్న మీ పళ్లని బ్రష్ చేసుకుని చిగుళ్లని మాలిష్ చేసుకోండి.

**చిగుళ్ల బాధలు అనారోగ్యానికి దారితీస్తాయి**



**ఉచితం!** "పళ్లు, చిగుళ్లను గురించి తెలుసుకోవలసిన శ్రద్ధ" దంత సంరక్షణ గురించిన సమాచారాన్నందించే రంగుల పుస్తకం. పోస్టు ఖర్చు కోసం 25 పైసల స్టాంపు జతపరుస్తూ దయచేసి ఈ చిరునామాకు వ్రాయండి.
ఫోర్‌హాన్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో,
పోస్ట్ బేగ్ నం. 11463, డిపార్ట్‌మెంట్ T-172-220
బొంబాయి 400 020.
ఏ భాషలో కావాలో వ్రాయండి.

**ఫోర్‌హాన్స్**
దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

220 F-203-TEL

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd.

కున్నాడు రాంబాబు.

మొహం కడుక్కుని కాఫీ కలుపుకుని తీసుకొచ్చింది అరుణ.

ఆ క్షణం నుంచే ఆమె అందించే పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోకూడదనుకున్న రాంబాబు ప్రొద్దున్నే ఆ కాఫీ నీళ్ళు గొంతు లోకి దిగందే అనాటి కాలకృత్యాలేవీ తీరవన్న అవసరాన్ని తేలిగ్గా గుర్తిస్తూ సెగలు క్రక్కుతూన్న కప్పును ఆమె చేతి నుండి అందుకుని, దాంట్లో ఎలాంటి విష పదార్థమైనా కలిపి ఉండదన్న నమ్మకాన్ని ఎలాగో ధైర్యంగా పెంచుకుంటూ కప్పును ఖాళీ చేయటానికి ఉపక్రమించాడు.

ఉదయం లేచినప్పటి నుంచీ మౌనంగా తన పనులు చేసుకు పోతూన్న రాంబాబు ప్రవర్తన కొంత వింతగా అనిపించినా అతన్నేమీ అడగలేక పోయింది అరుణ. కానీ భర్త భోజనం చేయకుండానే ఆఫీసుకు బయల్దేరబోతూంటే మాత్రం ఊరుకోలేక పోయింది.

"ఈ వేళ ఇన్‌స్పెక్షన్! త్వరగా వెళ్తేనే గాని పని తెమల్దు" 'అంటూ విపులు గప్పిన విస్సుకు మరో మాట మాట్లాడటానికి అవకాశం ఇవ్వ కూడదనుకుంటూ వేగంగా గుమ్మం దాటాడు రాంబాబు.

ఆఫీసులో కూర్చున్నాడన్న మాటే కానీ ఏ పనీ సరిగా చేయలేక, ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తేలీలా సతమతమవుతూండగా... మధ్యాహ్నం మూడు గంటలయ్యేసరికి రాంబాబు బుర్ర వేడెక్కి పోయింది. అక్కడ కూర్చోవాలనిపించక పర్మిషన్ తీసుకుని ఆఫీసు నుంచి బయటపడ్డాడు. రోడ్డు మీద నడుస్తూంటే ఫుట్‌పాత్ నిండా పరుచుకున్న పాత పుస్తకాల కుప్పల మధ్య కంట బడ్డ 'హిందూ వివాహ చట్టం' రాంబాబు దృష్టిని ఆకర్షించింది. బేరమాడకుండా ఆ పుస్తకాన్ని కొనుక్కుని, దగ్గర్లో ఉన్న పార్కులో కెళ్ళి కూర్చుని 'విడాకులు' గురించి వివరించిన అధ్యాయాన్ని విపులంగా అర్థం చేసుకుంటూ కూర్చున్నాడు.

రాత్రి ఎప్పటికో ఇల్లు చేరిన రాంబాబును 'ఇంత ఆలస్యం అయిందేం?' అని అడగలేక పోయింది అరుణ. భర్త అప్పుడూ భోజనం చేయకుండానే పడక దృశ్యాన్ని వేయబోతూంటే మాత్రం దుఃఖం ముంచుకొచ్చింది. అతని అంతర్వేదనా, మనస్తత్వాన్నీ తనింకా సరిగా అర్థం చేసుకోలేదని ఎంత సరిపెట్టుకుందామని ప్రయత్నించినా లాభం లేకపోయింది.

గత వారం రోజులుగా తన కొంగు విడవకుండా తిరిగిన మనిషి మనసు ఇంత అకస్మాత్తుగా ఇలా ఎందుకు మారిందో వూహించుకోలేక, "ఆఫీసులో ఏదైనా గొడవ జరిగిందా?" అనడిగింది అరుణ, ఇక ఉండబట్టలేక.

"ఆఫీసుకేం?... నా ఖర్మకాలి ఈ సంసారానికే విష్ఫలుకొచ్చి కాలిపోతూంది." అని మనసులోనే సణుక్కుంటూ, "తలనొప్పిగా ఉంది" అంటూ దుప్పటి నిండా తలవే ఆక్రమించుకుంటూ కళ్ళు మూసుకుని పడుకున్నాడు రాంబాబు.

'అమృతాంజనం రాయనా?' అని అడగలేక పోయింది అరుణ, భర్త నిద్రపోతూన్నట్లుంటే.

తన మంచం పక్కగా కింద చాప పరుచుకుని పడుకుంటాన్నిన భార్య నిద్రపోయే వరకూ తను మేల్కొనే ఉండాలని నిశ్చయించుకున్నాడు రాంబాబు. క్రితం రాత్రి నిద్ర లేకపోవటం వల్ల కళ్ళు మూతలు పడుతున్నా లెక్కచేయకుండా... ఆ రాత్రి అరుణ తన ప్రియుడితో ఏం మాట్లాడుతుందో విందామన్న ఆసక్తితో చెవుల్ని నిక్కబొడుచుకుంటూ ముంచుకొస్తున్న నిద్రను బలవంతాన ఆపుకుంటున్నాడు.

అర్ధరాత్రి గడిచిపోయింది.

తనకు తెలీకుండా అంతకు చాలా సేపటి క్రితమే నిద్రలోకి జారుకున్న రాంబాబు ఉన్నట్లుండి ఉలిక్కిపడుతూన్నట్లుగా లేచి పక్కలో కూర్చున్నాడు. అతని నిరీక్షణ ఫలించింది.

"రాజా!... రాజా!.."

కోపంతో వణికిపోతూ చేతికి అందిన దిండును తీసుకుని కసిగా నలుపుతున్న రాంబాబుకు డబ్‌డెబ్బైనా వూహించకుండా పనిపోయే దృశ్యం గుర్తొచ్చింది.

"రాక్షసీ! నీలాంటి అపవిత్రురాలి కోసమా నేను ఇన్నాళ్ళూ కలలు కంటూ తపించిపోయింది. ముందు నీ అంతం చూసి, ఆ తరవాత రాజాగాడెవడో వాడి ప్రాణాలు తీస్తాను! అంత వరకూ నాకు మనశ్శాంతి ఉండదు!..." అనుకుంటూ రాంబాబు మంచం మీద నుంచి లేచి లోతైన గొంతులో క్రింద చాప మీద పడుకోసున్న అరుణ కదులుతూ మరో పక్కకు ఒరిగింది.

నిరవికంటా వెలిగిన సిగరెట్ రాంబాబు చూపుడు వేలిని చుర్రుమనిపించడంతో సిగరెట్ పీకను విసిరి పారేస్తూ చెప్పున అరిచాడు.

ఆ అరుపుకు మెలుకువ వచ్చిన అరుణ, "ఏమిటి?" అంటూ భయపడుతూ లేచింది.

రాంబాబుకు ఏం చేయాలో తోచలేదు వెంటనే.

"గండు చీమేదో కుట్టినట్లుందంతే..." అంటూ మొహం నిండా దుప్పటి కప్పుకుని మళ్ళీ మంచం మీద వాలిపోయాడు.

అరుణ కూడా నిద్రమత్తులో అది ఎంతగా పట్టించుకోకుండానే తన కలల్లో కరిగిపోయింది.

తెల్లవారితే రెండో శనివారం కావటం వల్ల ఆఫీసుకు సెలవు. రోజంతా ఏం చేయాలో తెలీక విడాకుల సలహా కోసం ఏ లాయర్ దగ్గరకు వెళ్ళాలో ఆలోచిస్తూ సాధ్యమైనంత ఎక్కువకాలం పక్కలోనే కాలక్షేపం చేస్తూ సెలవు దినాన్ని గడిపేయాలనుకుంటూన్న రాంబాబుకు తెల్లవారుతూండగా నిద్ర ముంచుకొచ్చేసింది.

చాలా ప్రొద్దెక్కినా, అంత గాఢనిద్రలో ఉన్న భర్తను లేపటానికి అరుణకు మనస్కరించలేదు.

పోస్ట్‌మన్ కేక రాంబాబును మేల్కొల్పింది. అతను లేవబోతూండగా, "వస్తున్నా..." అంటూ వంటింట్లోంచి వినిపించిన భార్య కేక చెవిన పడటంతో మళ్ళీ నిద్రను నటిస్తూ పడుకున్నాడు అలాగే.

గుమ్మం దగ్గర పడున్న ఉత్తరాన్ని అందుకుంటూ రాంబాబు ఇంకా పడుకునే ఉండటాన్ని చూసి, ఉత్తరాన్ని అటూ ఇటూ త్రిప్పి చూసుకుంటూ మళ్ళీ లోపలికి వెళ్ళిపోయింది అరుణ.

మొహం నిండా కప్పుకున్న దుప్పటిని కొంచెం తొలగించి, అదంతా గమనిస్తూనే ఉన్న రాంబాబు పళ్ళను పటపటలాడించాడు. "ఆ రాజాగాడే రాసుంటాడు!..."

'ఆ ఉత్తరాన్ని తను ఎలాగైనా సంపాదించగలిగితే విడాకుల సమస్య తేలికగా పరిష్కారమైపోతుంది' అని వూహించుకుంటూ లేస్తూండగా బైటికొచ్చింది అరుణ,

"లేచారా? ... కాఫీ తీసుకొస్తాను" అని మళ్ళీ లోపలి కెళ్తూంటే నీరసంగా కనిపిస్తూన్న భార్య వంకే చూస్తూ తన భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతంగా ఎలా ముందుకు నడిపించాలంటూ ఆలోచిస్తూ ఉండిపోయాడు రాంబాబు.

భార్య కాఫీ కప్పు అందిస్తూంటే, "ఎక్కడనుంచా ఉత్తరం?" అని అడగాలనుకుని తను తొందరపడి బైటపడిపోతూ ఆ పరిస్థితినుండి ఏదో విధంగా తప్పించుకునే ప్రయత్నం చేసే ఎలాంటి అవకాశాన్నీ అరుణకు ఇవ్వకూడదనుకుంటూ, అలా ప్రశ్నించటం మూర్ఖత్వం అన్న ఆలోచనతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు రాంబాబు.

"నా మనసేం బాగోలేదు. అస్తమానం ఇల్లే గుర్తొస్తూందండీ!" భర్తకు పేపర్ అందిస్తూ అంది అరుణ, దిగులుగా.

రాంబాబు మౌనంగా వింటున్నాడు.

"ఇంటినుంచి ఉత్తరం కూడా వచ్చిందిప్పుడే..."

అంతకు క్రితం వచ్చిన ఉత్తరం తన పుట్టింటి నుంచి అని వినేసరికి రాంబాబు కొంచెం కుదుటపడ్డా రెండ్రోజుల నుంచీ భార్య కలవరిస్తూన్న 'రాజా ...', ఆ 'ముద్దులు' గుర్తొచ్చేసరికి మళ్ళీ ఒళ్ళు మండింది.

"నాన్నీ నన్నే కలవరిస్తూ విపరీతమైన జ్వరం కూడా తెచ్చుకున్నాట్ట!..."

"మీ నాన్నకి ఒంట్లో బాగోలేదా? ... రాజాకా?" బైటకు కనిపించని కోపంతో అప్రయత్నంగా ఆ మాటల్ని గట్టిగా అనేసి నాలిక కొరుక్కున్నాడు రాంబాబు.

తొందరపాటుతో నోరి జారినందుకు బాధపడ్డా, అరుణ ముఖ కవళికల్లోని ఆశ్చర్యాన్ని గమనిస్తూ ... ఆమె గురించి తనకు అంతా తెలిసినట్లుగా అలా దెబ్బ కొట్ట గలిగినందుకు మరోవైపు సంతోషంగా ఉంది రాంబాబుకు.

"ఆ పేరు మీ కెలా తెలుసు? ... ఎంతో ముద్దొచ్చినప్పుడు మాత్రమే నే నొక్కదాన్నీ వాడిని అలా ప్రేమగా పిలుస్తాను!... పాపం, వాడు నాదగ్గర అంత అలవాటుపడటం ప్రాణంమీద కొచ్చింది... పిచ్చి వెధవ ఎలా ఉన్నాడో?..." అరుణ గొంతు జీరబోయింది.

భార్యను కౌగిట్లోకి చేర్చుకుంటూ ఆమె కన్నీళ్ళు తుడిచాడు రాంబాబు. *